క్లుప్తంగా

ప్రశంసపత్రాలు అందజేత



బాలికలకు బెల్టులు, ప్రశంసపత్రాల ప్రదానం

సిరిసిల్ల: కరాటేలో శిక్షణ పొందిన బాలికలకు బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ ఆదివారం స్థానిక సెలెస్టియల్ స్కూల్ ఆవరణలో జరిగింది. పంచ్, బ్లాక్స్, కిక్స్, మూవింగ్ మూమెంట్, కటా స్పారింగ్ విభాగాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులు శ్రీనిక, లాస్య, ప్రియ లకు గ్రీన్ బెల్ట్, కారుణ్య, శ్రీజ, ధరణిలకు ఆరెంజ్ బెల్ట్‌లు, నిత్యశ్రీ, ఆలేఖ్య, వర్షిణికి ఎల్లో బెల్ట్‌లు, ప్రశంసపత్రాలు అందించారు. కార్యక్రమంలో స్థానిక మాజీ కౌన్సిలర్ గూడూరి భాస్కర్, స్కూల్ కరస్పాండెంట్ రాధాకృష్ణ, కరాటే మాస్టర్లు కుమ్మరి మల్లేశం, మామిడాల సమ్మయ్య, తమటం రామానుజమ్మ, నాగుల కనకయ్య పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



ఎన్గల్‌లో సీఎం, మంత్రుల చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న రైతులు

చందుర్తి: మండలంలోని ఎన్గల్ గ్రామానికి 33/11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నిధులు మంజూరు చేయడంతో గ్రామ రైతులు సంబరాలు జరిపారు. విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు రూ.3.40 కోట్లు మంజూరుకావడంతో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు ఆదివారం క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లింగంపల్లి సత్తయ్య, మాజీ ఉపసర్పంచ్ గసికంటి ప్రభాకర్, రైతులు లాండే సత్యం, తిరుపతి, హన్మంతు, లింగయ్య, రైతులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

‘హక్కులకంటే బాధ్యత గొప్పది’

వేములవాడ: సీతారాములు కల్యాణం సందర్భంగా వేములవాడ మాజీ ఎమ్మెల్యే రమేశ్ బాబు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. హక్కులకంటే బాధ్యత గొప్పదన్నది రామతత్వం కలిసి నడవాలన్నది సీతతత్వం అంటూ సోషల్ మీడియాలో ఆదివారం పోస్ట్ చేశారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ



ఎల్లారెడ్డిపేటలో చెక్కులు పంపిణీ చేస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని ఐదు గ్రామాల్లో పలువురికి మంజూరైన రూ.10 లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆదివారం కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నాయకులు పంపిణీ చేశారు. మండల కేంద్రంతో పాటు రాచర్లబొప్పాపూర్, రాచర్లగొల్లపల్లి, సింగారం, అల్మాస్‌పూర్, ఎల్లారెడ్డిపేట గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వరుస కృష్ణహరి, సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. అత్యవసర సమయంలో సీఎం సహాయనిధి పేదలకు వరంగా మారుతోందన్నారు. పట్టణ అధ్యక్షుడు ఎద్ల సందీప్, నాయకులు మీసం రాజం, శివరామకృష్ణ, నర్సింహారెడ్డి, బాలయ్య, దేవరాజు, నర్సాగౌడ్, పిల్లి కిషన్, ఉన్నారు.

తుర్కపల్లిలో..



ముస్తాబాద్: మండలంలోని తుర్కపల్లిలో బాధిత కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. ఇక్కడ ఏఎంసీ డైరెక్టర్ సారగొండ రాంరెడ్డి, నాయకులు నాగరాజు, నర్సయ్య, దేవయ్య, లింగం, అంజయ్య, నర్సింగం, రాములు, రాజయ్య, కృష్ణ తదితరులున్నారు.

ప్రెస్‌క్లబ్ కార్యవర్గం



ఎన్నికైన నూతన కార్యవర్గం

సిరిసిల్లటౌన్: సిరిసిల్ల ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఆకుల జయంత్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఆడెపు మహేందర్, ఉపాధ్యక్షుడిగా బొడ్డు పరశురాములు, సహాయ కార్యదర్శిగా కంకణాల శ్రీనివాస్, కోశాధికారిగా వంకాయల శ్రీకాంత్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా బుస్సా రామనాథం, చొటపల్లి వెంకటేశం, దుమాల రాము, జంగిలి రాజు, ముంద్రాయి శ్రీనివాస్, ప్రయాకర్‌రావు వేణుకుమార్ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా భద్రాచలం, టీవీ నారాయణ, తడక విశ్వనాథం వ్యవహరించారు.



సిరిసిల్ల టౌన్: శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో కల్యాణం జరిపిస్తున్న అర్చకులు



గంభీరావుపేట సీతారామ స్వామి ఆలయంలో..



ఎల్లారెడ్డిపేట: రాచర్లగొల్లపల్లిలో కల్యాణం తిలకిస్తున్న భక్తులు



సిరిసిల్ల టౌన్ : సిరిసిల్లలో స్వామివారి కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

కమనీయం.. సీతారాముల కల్యాణం

శ్రీరామనవమిని పురస్కరించుకొని జిల్లావ్యాప్తంగా పలు ఆలయాల్లో సీతారాముల కల్యాణాన్ని ఆదివారం కనుల పండువగా నిర్వహించారు. భక్తుల పెద్ద ఎత్తున తరలివచ్చి కల్యాణం వీక్షించారు. జిల్లాకేంద్రం, పట్టణాలు, మండలకేంద్రాలు, గ్రామాల్లోని రామాలయాలతోపాటు పలు ఆలయాల్లో సీతారాముల కల్యాణాన్ని వేద మంత్రోచ్చరణాల మధ్య నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. తంగళ్లపల్లి మండలకేంద్రంలోని సీతారాముల స్వామి ఆలయంలో స్వామివారి కల్యాణానికి ప్రత్యేకత ఉంది. అన్ని ప్రాంతంలో మధ్యాహ్నం లోపు స్వామివారి కల్యాణం నిర్వహిస్తే ఇక్కడ మాత్రం రాత్రి సమయంలో నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. కల్యాణ మహోత్సవానికి హాజరైన భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



సిరిసిల్ల టౌన్: స్వామివారి శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు



కోనరావుపేట : మామిడిపల్లిలో పూజలు చేస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విప్ ఆది శ్రీనివాస్



తంగళ్లపల్లి : పద్మనగర్‌లో మంగళహారతులతో మహిళలు



ముస్తాబాద్: సీతారాముల కల్యాణ వేడుక



వేములవాడ అర్బన్ : అగ్రహారంలో కల్యాణానికి హాజరైన భక్తులు



చందుర్తిలో..



కోనరావుపేట: మల్కపేటలో కల్యాణం తిలకిస్తున్న మాజీ మంత్రి ఆనందరావు, చల్మెడ, తదితరులు



ఎల్లారెడ్డిపేట: గొల్లపల్లిలో రథోత్సవం



సిరిసిల్ల కల్చరల్ : రథోత్సవానికి ముందు నెహ్రూనగర్ హనుమాన్ దీక్షాపరులు



బోయినపల్లి: ఎదుర్కోళ్ల మహోత్సవం



ఇల్లంతకుంట : కల్యాణం జరిపిస్తున్న అర్చకులు



తంగళ్లపల్లిలో రాములోరి కల్యాణం తిలకిస్తున్న భక్తులు



వీర్నపల్లి: కల్యాణం తిలకిస్తున్న భక్తులు



రుద్రంగిలో సీతారాముల కల్యాణం జరిపిస్తున్న అర్చకులు



సిరిసిల్లటౌన్ : పట్టణంలో రథోత్సవం

మహాత్ముడి ముఖానికి మాస్క్

సిరిసిల్ల: జిల్లా కేంద్రంలో మహాత్మాగాంధీ విగ్రహం ముఖానికి గుర్తు తెలియని వ్యక్తులు ఆదివారం గంతలుకట్టారు. పట్టణ నడిబొడ్డున ఉన్న గాంధీజీ విగ్రహం తలకు ఎర్రని గుడ్డను కట్టి, ముఖానికి తెల్లని గుడ్డ కట్టారు. శ్రీరామనవమి రోజున ఇలా జాతిపితను అవమానిస్తూ.. గుడ్డను కట్టడం చర్చనీయాంశమైంది. సిరిసిల్లలో ఈ దృశ్యాన్ని చూసిన వారు ఓ మహాత్మా.. నీ విలువ తెలియని ఆ మూర్ఖుడిని మన్నించు అని మనసులో కోరుకున్నారు.



రూ.50వేలు పలికిన రాములోరి లడ్డూ



నారాయణపూర్‌లో లడ్డూ దక్కించుకున్న నర్సింహారెడ్డికి సన్మానం



నారాయణపూర్‌లో స్వామివారికి వెండి పాత్రలు అందిస్తున్న శ్రీనివాస్ దంపతులు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని నారాయణపూర్‌లోని సీతారామస్వామి ఆలయంలో కల్యాణం పురస్కరించుకొని లడ్డూకు వేలంపాట నిర్వహించగా ధర రూ.50వేలు పలికింది. గ్రామానికి చెందిన ఆర్‌ఎంపీ వైద్యులు పాముల శ్రీనివాస్ రూ.65వేల విలువ గల వెండి పాత్రలను వితరణ చేశారు. భక్తులకు ప్రముఖ వైద్యులు జి.సత్యనారాయణస్వామి అన్నదానం చేశారు. నర్సింహరెడ్డికి వేములవాడ ఆలయం నుంచి తెప్పించిన స్వామివారి లడ్డూను అందజేసి సన్మానించారు. శ్రీనివాస్ దంపతులను, వైద్యులు సత్యనారాయణస్వామిని శాలువాలతో సత్కరించారు. ఆలయ కమిటీ చైర్మన్ మోతె లక్ష్మారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, పండితులు, తదితరులు పాల్గొన్నారు.



వేములవాడఅర్బన్: నందికమాన్ వద్ద ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న బీజేపీ నాయకులు

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం



గంభీరావుపేట: ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న బీజేపీ నాయకులు

వేములవాడ అర్బన్/గంభీరావుపేట/బోయినపల్లి/చందుర్తి/వీర్నపల్లి/కోనరావుపేట/ వేములవాడ రూరల్/తంగళ్లపల్లి/ముస్తాబాద్/ఎల్లారెడ్డిపేట: బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లోని మండలకేంద్రాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలో ఆ పార్టీ నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాలను ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నార

హ్యాపీ బర్త్‌డే ఎస్పీ సార్..

- రాజన్న ప్రసాదం అందించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



ఎస్పీ మహేశ్ బీ గీతేకు రాజన్న ప్రసాదం అందిస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ: ఎస్పీ మహేశ్ బీ గీతే జన్మదినం సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదివారం శుభాకాంక్షలు తెలిపారు. రాజన్న ఆలయ చైర్మన్ చాంబర్‌లో స్వామి వారి ప్రసాదాలు అందించి శాలువాతో సత్కరించారు. ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి పాల్గొన్నారు

ఎస్పీని కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

తంగళ్లపల్లి: జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన మహేశ్ బీ గీతేను ఆదివారం తంగళ్లపల్లి ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు సావనపల్లి బాలయ్య మాదిగ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మండల గౌరవాధ్యక్షుడు మల్యాల లచ్చన్న మాదిగ, సీనియర్ నాయకులు మునిగె శంకర్ మాదిగ తదితరులున్నారు.



సన్నబియ్యం వచ్చాయ్..

సిరిసిల్ల: ప్రభుత్వం తొలిసారిగా రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయడంతో కార్డుదారులు దుకాణాల వద్ద క్యూ కడుతున్నారు. చాలా మంది ఇన్నాళ్లు దొడ్డుబియ్యం తీసుకోకుండా రేషన్‌షాపుల్లో వేలిముద్రలు వేసి కిలోకు రూ.12.50 చొప్పున నగదు తీసుకెళ్లేవారు. ఇప్పుడు సన్నబియ్యం పంపిణీ చేస్తుండడంతో తమ వంతు బియ్యం ఇంటికి తీసుకెళ్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 345 రేషన్‌షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నారు. అయితే కొన్ని షాపుల్లో సగం కోటానే రావడంతో శనివారం నాటికే సన్నబియ్యం పంపిణీ నిలిచిపోయింది. రెండు, మూడు రోజుల్లో వస్తాయని రేషన్‌డీలర్లు లబ్ధిదారులకు చెబుతున్నారు.

గ్రామాభివృద్ధికి కృషిచేస్తా



హైమాస్ట్ లైట్లను ప్రారంభిస్తున్న హన్మండ్లు

గంభీరావుపేట: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామాలు అభివృద్ధి బాట పడుతున్నాయని, శ్రీగాధ గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు అన్నారు. మండలంలోని శ్రీగాధలో నూతనంగా ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు. బోరుబావుల ఏర్పాటుకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. సమావేశంలో మాజీ సర్పంచ్ కత్తుల బాబు, ఏఎంసీ డైరెక్టర్ లక్ష్మణ్‌రావు, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బందెల రాజు, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, కార్తీక్, కాశాగౌడ్, స్వామి, స్టీఫెన్, నర్సింలు, మోహన్‌రావు, శ్రావన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

రాములోరి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

- ఈ నెల 15 వరకు రోజుకో వాహనంపై దర్శనమివ్వనున్న సీతారాములు
- గంభీరావుపేటలో 700 ఏళ్లుగా వెలుగుతున్న నందదీపం
- ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి



శ్రీ సీతారామస్వామి మూల విగ్రహాలు



700 ఏళ్లుగా వెలుగుతున్న నంద దీపం

గంభీరావుపేట: మండలకేంద్రంలోని శ్రీ సీతారామ స్వామి దేవస్థానంలో ఏటా నిర్వహించే వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభమయ్యాయి. ఉత్సవాల నిర్వహణకు ఆలయాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. విద్యుద్దీపాలతో అలంకరించారు. ఏటా శ్రీరామనవమి నుంచి తొమ్మిది రోజుల పాటు ఉత్సవాలు నిర్వహిస్తారు. రోజుకో వాహనంపై స్వామివారు పురవీధుల్లో భక్తులకు దర్శనమిస్తారు. స్వామివారు రోజుకో వాహనంపై పురవీధుల్లో భక్తులకు దర్శనమిస్తారు. స్వామివారిని అశ్వ, శేష, గజ, చంద్రప్రభ, హనుమత్, గరుఢసేవపై ఊరేగిస్తారు. చివరి రోజు రథోత్సవం కనుల పండువగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఏర్పాట్లు చేసింది. ఆలయంలో నిత్యం పల్లకి సేవ, నిత్యసేవ, హోమం నిర్వహిస్తారు. 7న అశ్వ వాహన సేవ, 8న గజవాహన, 9న సూర్యప్రభ, 10న శేష వాహన 11న హనుమత్, 12న పొన్నసేవ, 13న గరుడ సేవోత్సవం, 14న స్వామివారు ఐదంతస్తుల రథంపై భక్తులకు దర్శనమిస్తారు.

700 ఏళ్లుగా వెలుగుతున్న నంద దీపం

ఆలయ నిర్మాణ సమయంలో ఏర్పాటు చేసిన నంద దీపం ఇప్పటికీ (700ఏళ్లుగా) నిత్యం వెలుగడం ఇక్కడి ప్రత్యేకత. గంటపై చెక్కబడిన తెలుగు అంకెల ఆధారంగా 700 ఏళ్ల క్రితం దీపం ఏర్పాటైనట్లు తెలుస్తోంది. దీపం దర్శనానికి భక్తులు రోజు వందలాదిగా తరలివస్తున్నారు. పురాతన ఆలయాన్ని 2018లో భక్తుల విరాళాలతో పునరుద్ధరణ చేశారు. ఆలయం ఎదుట ఉన్న కల్యాణ మండపం ఎక్కడా లేని విధంగా 16 స్తంభాలతో చతురస్రాకారంలో నిర్మించి ఉంది. ఇదే కల్యాణ మండపంపై సీతారాముల కల్యాణం వైభవోపేతంగా నిర్వహించారు.

నేడు కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ముస్తాబాద్: మండలంలోని కొండాపూర్, ఆవునూర్, గన్నెవానిపల్లె, తెర్లుమద్ది, మొర్రాయిపల్లెలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రారంభించనున్నట్లు ఏపీఎం దేవరాజు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.